అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# కారుచిచ్చు

-పొన్నాడ కుమార్

## అతడు కుక్కను వెంటబెట్టుకుని కొండెక్కుతున్నాడు.

## కాషాయ బట్టలు కట్టుకుని కాలినడకనే పోతున్నాడు.

ఘాట్ రోడ్డులో అలా పైపైకి పోతూ మధ్యలో ఒకచోట ఆగి పక్కనే ఉన్న రాయిమీద కూర్చున్నాడు అలసట తీర్చుకుంటూ అన్ని దిక్కులూ పరికించాడు.

కొండకింద మైదానంలో తన బంగళా రాయంచలా కన్పిస్తోంది. చుట్టూ పచ్చిక మేస్తున్న గంగి గోవులు ప్రాణప్రదాతల్లా కన్పిస్తున్నాయి.

కొండ శిఖరాన పరిశోధనాలయం ఐరావతంలా కన్పిస్తోంది. చుట్టూ ఎగురుతూన్న పావురాళ్ళు శాంతి దూతల్లా కన్పిస్తున్నాయి.

ఓ పక్కలోయలు
మరో పక్క కొండ చరియలు
మధ్యలో పాములా మెలికలు తిరిగిన ఘాట్ రోడ్డు.

ఆ రోడ్డు అంచునే అతడు కూచున్న రాయి కదుల్తోంది. అది ఏ క్షణాన్నైనా లోయలోపడొచ్చు దాంతో పాటు అతడు కూడా లోయలో పడ్తాడు.

ఈ ప్రమాదాన్ని ఊహించిన అతడు వెంటనే లేచి రోడ్డు మధ్య కొచ్చాడు. ఆ కుక్క కూడా అతడి వెనకాలే వచ్చింది.

సర్వకాల సర్వావస్థల్లోనూ అగి అతడి వెన్నంటే ఉంది దానికి విశ్వాసముంది. భక్తి ఉ[illegible]. ప్రేమ ఉంది. రెండేళ్ళ కిందట రెండు వారాల పసికూన. రెండు బిస్కట్ ముక్కల్తో రెండు చెమ్చాల పాల చుక్కల్తో రెండు కాళ్ళను చుట్టుకున్న మూగజీవి.



దానికి అయ్యగారి ఆదరణేగాని అమ్మగారి ఆప్యాయత లేదు. అమ్మగారికి బైట బోలెడు పనులు. ఇంట్లో ఉన్నప్పుడు ఒక్క క్షణమైనా తీరిక ఉండదు. బెడ్ రూముకే అతుక్కుపోతుంది ఆ నవలామణి.

అతడు మళ్ళీ నడక ఆరంభించాడు. కుక్క అతణ్ణి అనుసరిస్తూంది.

ఘాట్ రోడ్డులో బ్లయిండ్ కర్వ్! డౌన్ గ్రేడియంట్లో ఎదురుగా వచ్చిన కారు సడన్ బ్రేకుతో కీచుమంటూ ఆగింది. కారు లోయలో పడ్లేదు. కారుకింద అతడు పడ్లేదు. కుక్క అప్పటికే అతణ్ణి పట్టి పక్కకు లాగేసింది.

ఓ సుందరాంగుడు డ్రైవర్ సీట్లోంచి తలకాయ బైటకు పెట్టి అరుస్తున్నాడు.

"ఏం! సన్యాసీ! భూమ్మీద నూకలు చెల్లాలనా ఏమిటి రోడ్డు మధ్యలో నడుస్తున్నావ్! మార్నింగ్ లేవగానే ఎవరి ముఖం చూశావో!? బతికి పోయావ్! పో..పో.."

కుక్క, సుందరాంగుడి వైపు తీక్షణంగా చూసి మొరిగింది. ఆ సుందరాంగుడు బంగళాకు అనేకసార్లు వచ్చాడు. అతణ్ణి చూసి అప్పుడూ మొరిగింది. ఇప్పుడూ మొరిగింది.

ఫ్రంట్ సీట్లో సుందరాంగుడి పక్కనే ఉన్న సుందరాంగిని కుక్క గుర్తు పట్టింది.

సాక్షాత్తూ అమ్మగారు!

కిటికీలోంచి వేళ్ళాడుతూన్న పల్చటి పైటను నోటకర్చి అమ్మగారికి అందించింది కుక్క.

మంచుతెర కదలిపోతూంటే అమ్మగారు అయ్యగార్ని పోల్చుకుంది. పైట కూడదీసుకుని గుండెలనిండా కప్పుకుంది.

అది చూసిన సుందరాంగుడు ఆమె భుజం మీంచి చెయ్యితీసేస్తూ అన్నాడు. "ఓహో! మీ శ్రీవారు కదూ! సారీ మేడమ్! రికగ్నైజ్ చేయలేకపోయాను. నెల్లాళ్ళ కిందట బంగళాలో చూసినప్పటికీ ఇప్పటికీ ఎంత ఛేంజ్!? మాసిన గడ్డం, కాషాయ గుడ్డలు!!"

కుక్క తనస్వామిని కారు పక్కకు కిటికీ దగ్గరగా తీసికొచ్చి అమ్మగార్ని చూడమన్నట్లుగా చూసింది. స్వామీజీ రెప్పలార్పకుండా ఓ మారుచూసి కొండ శిఖరాలకేసే దృష్టి మరల్చాడు.

"ఏం! స్వామీజీ! వేషం మార్చేశారు! చూపుకూడా మార్చేశారే! లైఫ్ మీద విరక్తా? ఆస్ట్రల్ వైఫ్ కోరిన అతి చిన్న కోర్కెను తీర్చేసి ఉంటే తమకీ దుస్థితి కల్గకపోవునేమో!

బ్యాంకులో డబ్బుల్లేకపోతే బంగళాలో కొంత భాగం అమ్మేసి ఆమె కోరిన కారు కొనేసి ఉండాల్సింది. పెద్దింటి బిడ్డవేమో మరి!?

రాజ్యాలూడినా, రాచరికపు గొప్పలు రాణీగార్ని వదల్లేదని మీకు తెలీదా? అప్పటి పల్లకీలు బోయీలూ లేకపోయినా హాయిగా ఓ మారు షికారుకెళ్ళి రాడానికి ఓ బుల్లికారైనా ఉండాలనిపించలేదా మీకు?

మీ తాత తండ్రులు పావనం చేసి వదిలేసిన బంగళా ఇప్పుడు బూజెక్కి ఎందుకూ పనికి రాకుండాపోతూంటే! అమ్మేసి ఉంటే ఈ పాటికది ఏ డిస్టిల్లరీ గానో, ఫైవ్‌స్టార్ హోటల్‌గానో, ఫిల్మ్ స్టూడియోగానో మారి, కుక్కల్లా తిరిగే రకరకాల కార్లతో మనుషుల్తో కలకల్లాడుతూ ఉండేది గదా! ఆ భాగ్యం మనకేదీ?

'వ్య' చతుష్టయంగా పేరొందిన వ్యవసాయం, వ్యవహారం, వ్యాపారం, వ్యభిచారం ఈ నాలుగు రంగాల్లో సెంటిమెంట్స్ పనికిరావని ఎక్కడో చదివానబ్బా!

నవల పేరు గుర్తుకు రావటంలేదు...ఇంతకూ ఏముద్ధరిద్దామని ఇప్పుడీ వేషంలో కొంపొదలి కొండ కొచ్చారు? కారడవుల్లో కాలి నడకనే పోతున్నారు!? మఠానికా? మందిరానికా? కాళ్ళుపీకి పైకెళ్ళలేకపోతే చెప్పండి నా కార్లో దిగబెడ్తా! లేదంటే మీ బంగళాకే చేరుస్తా!" అంటూ సుందరాంగుడు బ్యాక్ సీట్ చూపించాడు.

స్వామీజీ ఓపిగ్గా విని నిదానంగా అన్నాడు.

"నీలాంటి వాడికి నేను జవాబియ్యవలసిన అవసరం లేదు. అయినా నీకు తెలియని విషయాలు మాలాంటి వారు చెప్పాలి! ఇంతకు ముందెన్నడూ నువ్వు నా ఎదుటపడ్లేదు. నా కుక్కను కూడా తప్పించుకునే తిరిగావ్.

నువ్వు విషం కల్పిన రొట్టెముక్కను కాకి తిని చచ్చిపోయింది. మా బుజ్జి(కుక్క) ముట్టకుండా ప్రాణాపాయం నుండి తప్పించుకుంది. అనుకోకుండా ఇప్పుడు మాకు చిక్కావ్! నిన్నేమైనా చేయగలను" అంటూ లుంగీ సవరించుకుంటూ మొలకట్టు బిగించాడు.

సుందరాంగుడు మాట్లాడకుండా భయం భయంగా చూస్తున్నాడు. కాషాయ గుడ్డల్లో కూడా కత్తులు దాగి ఉంటాయని విన్నాడు.

"ఏమిటలా చూస్తున్నావ్? భయపడకు! నా మొల్లో మారణాయుధాలు ఏవీ లేవు.

నా సాత్వికాహారం, ఆహార్యం నాలో సాధువును రక్షిస్తున్నాయి. శాంతియుత పవిత్ర జీవన మార్గాన్ని అవలంభింపచేయడానికి ఈ నిరాడంబర దీక్షా వస్త్రాల్లోనే మనవాళ్ళు చాలా మంది మన సంస్కృతిని విజ్ఞాన శాస్త్ర సమ్మతంగా విశ్లేషించి చెప్పదలచి దేశ దేశాలు తిరిగారు...

భారతీయ ఋషులు పాదచారులై కొండకోనలచేరి పళ్ళూ, కాయలూ తింటూ విశ్వమానవ కళ్యాణానికై నిర్మల వాతావరణంలో తపస్సు చేశారు. నేను అంతటి వాణ్ణి కాను.

మానవుల్ని ఉద్ధరించే శక్తి నాలో లేదు. కనీసం మృగాల మీదనైనా దయ, సానుభూతి చూపాలన్నదే నా ధ్యేయం. వాటిని ఆరోగ్యవంతంగా బ్రతికించాలన్నదే నా లక్ష్యం.

మనుషుల్లో లేని ప్రత్యేక గుణగణాలు కొన్ని పశుపక్ష్యాదుల కెలా వచ్చాయో తెల్సుకోడానికి, మూగజీవుల ప్రవర్తనపై, విశ్వాసంపై, జీవన సరళిపై వాటి ఆయుఃప్రమాణం పెంచే పద్ధతులపై పరిశోధనలు చెయ్యడానికి ఆ కొండ శిఖరాన వెలసిన పరిశోధనాలయానికి నా కుక్కను పరీక్షకై తీసికెళ్తున్నాను.

37 ఏళ్ళ అనుభవంతో మనిషి గడించిన జ్ఞానాన్ని ఒక్క ఐదేళ్ళలో కుక్క సంపాదించగలదని ఈ మధ్యనే పరిశోధకులు వెల్లడించారు. కుక్క నాప్రాణం.. నేను బ్రతికినన్నాళ్ళు ఇది బతకాలి! నాకిప్పుడున్నదల్లా ఈ శునకమొక్కటే!

ఆడంబరాలకూ, శారీరక సుఖాలకూ, విందులకూ,

## పరిచయం



పొన్నాడ కుమార్

పేరు : పొన్నాడ కుమార్

జన్మ స్థలం : ఎలమంచిలి, విశాఖపట్నం జిల్లా,

నివాసం : బరంపురం (ఒరిస్సా రాష్ట్రం)లో.

ఉద్యోగం : ఆగ్నేయ రైల్వేలో వాణిజ్య శాఖ ఉద్యోగిగా పదవీ విరమణచేసి ఆ తర్వాత స్థిరపడింది బరంపురం (ఒరిస్సా)లో.

అనుభవం : రచయితగా, రంగస్థల నటుడిగా, గాయకుడిగా అర్ధ శతాబ్ది అనుభవం.

కథ,నాటకం, వ్యాసం,సమీక్ష ఇత్యాది సాహితీ ప్రక్రియల్లో స్వీయ రచనలు ప్రముఖ పత్రికలన్నిట్లో ప్రచురింపబడ్డాయి.

స్థానిక 'వికాసం' సాహితీ సంస్థకు గత పాతికేళ్ళుగా సేవలందిస్తూ, ప్రస్తుతం ఓ కథల సంపుటినీ, గద్యపద్య (కుమారీ ఛాయం) శతకాన్నీ సంగీత ప్రధానమైన భక్త త్యాగయ్య నాటకాన్నీ ప్రచురించే ప్రయత్నం.

అభిమాన రచయితలు కాళీపట్నం, మధురాంతకం, స్వర్గీయ ఉప్పల లక్ష్మణరావు.

-పొన్నాడ కుమార్,
4వ లేన్, ప్రేంనగర్, బరంపురం - 760 002
(ఒరిస్సా రాష్ట్రం)

విలాసాలకూ వెచ్చించే ధనాన్ని ఏదైనా మంచిపనికి వినియోగించాలనే నేను అనుకున్నాను. అలాగే మా బంగళాను కూడా..."

"ఐడియా సూపర్‌గా ఉంది. నువ్వేదో రమణ మహర్షివో, రామకృష్ణ పరమహంసవో, వివేకానందవో, అరవిందవో అయిపోడానికి రాత్రికి రాత్రే మారిపోయావను కున్నాను.

కాని ఇలా భూతదయమీద, అహింసమీద లెక్చర్లివ్వడానికి బుద్ధుడికీ, గాంధీకీ, ఏసుక్రీస్తుకీ ఏజెంటుపై తిరుగుతున్నావని నాకు తెలీదు. శునకం నీ ప్రాణం కాబట్టి కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టి ఊరేగించు. తిరగేస్తే డాగ్ బికమ్స్ గాడ్.

నీ కుక్క ప్రేమకు చిహ్నంగా అది చచ్చింతర్వాత దాని పేర ఓ కాలభైరవాలయం కట్టించకూడదూ?

మన దేశంలో ఈ రకం గుళ్ళు చాలా తక్కువగా ఉన్నాయి. కుక్క భక్తులకు కూడా కొదవ ఏమీలేదు వారంతా నీ పేరు చెప్పుకుని తరిస్తారు" సుందరాంగుడు వేళాకోళం చేశాడు.

"మనిషి కన్నా కుక్క తెలివైంది! విశ్వాస పాత్రమైంది! సూక్ష్మగ్రాహి! కాలజ్ఞాని! అది వ్యోమగామి పైకా బంధువుగా చరిత్ర పశస్తి.

స్వర్గారోహణంలో ధర్మరాజు నేస్తంగా పురాణప్రసిద్ధి! జారచోరుల్నీ, నయవంచకుల్నీ పసిగట్టి పట్టివ్వగల డిటెక్టివ్' స్వామీజీ సగర్వంగా అన్నాడు.

"మొద్దు బుర్రలకు ఎద్దుబుర్రలే మార్గదర్శకం! తోటి మనిషిని ప్రేమించలేని వాళ్ళకు జంతువులే ఆదర్శం!!" అంటూ సుందరాంగుడు ఫెళ్ళున నవ్వాడు.

ఖరీదైన సిగరెట్టు పొగ పీల్చి స్వామిజీ మీదకొదిలి ఫ్ అని కుక్క మీదికి చిటికేసి దులిపాడు.

జాగిలం వొళ్ళుదులుపుకుని విజృంభించింది.

"బుజ్జీ! అగు! ఆగు!" అంటూ స్వామీజీ ఎంతవారిం చినా అది సుందరాంగుడి చేతిని కొరికేసింది.

"యూ! బ్లడీ బిచ్! నీకెందుకే ఇంత రోషం? ఓహో తెల్సింది. పిచ్చిముండవు! నమ్మిన బంటుని!! నీ మాస్టర్నంటే నీకు కోపం రాదా మరి!?" అంటూ సుందరాంగుడు పక్కనే ఉన్న హ్యాండ్ స్టిక్ తీసి దాని మీదకు విసిరాడు. కరాటే హీరోలా ఆ కర్ర గాల్లోకి ఎగిరి తోయలోపడింది.

"దాన్ని మళ్ళీ రెచ్చగొట్టకు! నీకు పుణ్యముంటుంది" స్వామీజీని వేడుకున్నాడు.

సుందరాంగికి ఒళ్ళు మండిపోయింది.

"కుక్కను పెంచగానే సరిగాదు. దాన్ని కంట్రోల్ చేసే విధానం తెలియాలి! సాధువు ముద్ర వేసుకుని కుక్కలచేత, పాముల చేత కరిపించడం కొత్తరకం వెరైటీ హింసా పద్ధతి కాబోలు" అని స్వామీజీని దుయ్యబట్టాల నుకుంది.

కాని స్వామీజీ కుక్కను నిమురుతూ శాంతింప జేస్తున్నాడు.

కుక్క కాటుకి నెత్తురు చిమ్ముతూన్న కుడిచేతిమండకు కర్చీఫ్ చుట్టబెట్టుకుంటూ సుందరాంగుడు స్వామీజీ కేసి, కుక్కకేసి కొరకొరా చూస్తూ- "ఈ రెచడ్ క్రియేచర్ని ఉసిగొల్పి దారి గాచి మామీద రివెంజ్ తీస్కొదల్చావా!? ఐ డోంట్ కేర్! నువ్వు పెద్దమగాడివి కదూ! మగాడినన్న అహం కదూ! డోంట్ యు ఫీల్ గిల్టీ?" తడబడ్తూ అన్నాడు.

అతడి కళ్ళు ఎర్రబడ్డాయి. బాటిల్ మాటలు కంపుకొడ్తున్నాయి.

"ఎదుటి వాళ్ళ బలహీనతల్ని ఆసరాగా తీసుకుని వాళ్ళను ఎక్స్‌ప్లాయిట్ చేసి లొంగదీసుకోడం ఒక కళ. ఆ కళలో చిన్నవాడివైనా ఆరితేరినవాడవు.

రకరకాల పుస్తకాలు, ఫోటోలు, ఆడియో, వీడియో క్యాసెట్లు తెచ్చియిస్తూ ఈమె సాహితీ పిపాసను, కళాతృష్ణను తీర్చే నెపంతో దొరలా నటిస్తూ దొంగ కార్లో వచ్చిన టోపీ మనిషివి.

పరస్త్రీతో అందునా కన్నతల్లి వయసున్న స్త్రీతో ఒళ్ళుమరిచి, కళ్ళు మూసుకుని తిర్గే నీలాంటి నీతిమాలిన యువకుడికి ఆయుఃక్షీణం తథ్యం" స్వామీజీ దృఢంగా అన్నాడు.

"శపిస్తున్నావా? ఫర్వాలేదు నువ్వెన్ని వందలసార్లు తిట్టినా నాకేం కాదు. నీకే నోరు నొప్పి! మంత్రాలకు చింతకాయలు రాలే కాలంపోయింది.

నేనూ పురాణాల్లు విన్నాను. ఇంద్రుడికి ఒళ్ళంతా చిల్లులు, చంద్రుడికి ముఖమంతా మచ్చలు. కావాలని బవిరిగెడ్డాల మునులు శపించారే గాని ఆ ఇంద్రుడూ, చంద్రుడూ చావాలని నీలావారు కోరలేదు.

వారి బలహీనత లేమిటో వారికి తెలుసు. వారు ఆ జన్మ ఋషులు. నీలాంటి నడమంత్రపు నకిలీ సన్యాసులు కారు. తలక్రిందులుగా ఎన్నేళ్ళు తపస్సు చేసినా వారి పవరు నీకు రాదు" సుందరాంగుడు వికటంగా నవ్వుతూ బ్యాలెన్సు లేకుండా ఊగుతూ వాగుతున్నాడు.

సుందరాంగి అతణ్ణి మోచేత్తో పొడుస్తూ అంది "మైడియర్ బోయ్! ఎందుకు వాదం? పద పోదాం! ఇతడు మనతోరాడు. కుక్కతో కొన్నాళ్ళు ఈ కొండల్లో తిరిగి పిచ్చితగ్గగానే వస్తాడు."

"నేను ఇప్పట్లో రానేమో! నువ్వు నెల్లాళ్ళుగా కనబడకపోయే సరికి నీకే మతిచలించి ఎక్కడికి పోయావో ననుకున్నాను" అన్నాడు స్వామిజి.


"అలాగని పేపర్లో ప్రకటించారా? పోలీసు రిపోర్టిచ్చారా?"

"అంత అవివేకిని గాకముందే, అలస్యంగానైనా నన్నీ జంతువే మేల్కొల్పింది. రోగం వస్తే చికిత్సకోసం మనుషులకు అధునాతనమైన హాస్పిటల్స్ ఎన్నో ఉన్నాయి.

వాటిలో ఉన్మత్తులూ, దుర్మార్గులూ, హంతకులు సైతం బతికిపోగలరు కాని బాధలూ, వ్యాధులూ చెప్పుకోలేని పశు పక్ష్యాదులకు మనదేశంలో తగినన్ని వైద్యశాలల్లు లేవు.


అంతాపోగా మిగిలిన నా స్థిరాస్తి అయిన బంగళాను దాని పరిసరమైదానాన్ని వెటర్నరీ హాస్పిటల్‌కై ఉదతాభక్తిగా గవర్నమెంటుకు రాసిచ్చేశాను.

నీ పలాయన పుణ్యమా అని నాకు తోచినట్లుగా నేను చేసిన మంచిపని ఇదే అనుకుంటున్నాను" స్వామీజి




వి. బావాజి, కార్టూనిస్ట్, కురబాలకోట-517350, జిల్లా:చిత్తూరు.

# ఇదో సెంటిమెంట్



రిషికపూర్‌కి లక్కీ హీరో అనే పేరుంది. అతని పక్కన తొలిసారిగా నటిస్తే ఇక ఆ హీరోయిన్ దశ తిరిగినట్టేననే సెంటిమెంట్ ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఇందుకు భిన్నంగా 'ఆ హీరో'పక్కన మొదటిసారి కలిసి నటిస్తే ఇక అంతే సంగతులు అనే టాక్ ఉంది బాలీవుడ్‌లో ఆ హీరో ఎవరో కాదు సల్మాన్‌ఖాన్! సల్మాన్‌ఖాన్ పక్కన తొలిసారిగా నటిస్తూ చిత్ర రంగానికి పరిచయమైన హీరోయిన్లు రవీనా టాండన్, నగ్మా, ఆయేషా జుల్కా నిన్న మొన్నటి వరకు ఫ్లాప్ హీరోయిన్లుగా ఎన్నో అవస్థలుపడి ఇప్పటికో గుర్తింపు తెచ్చుకోగలిగారు.

-మౌర్య.

ఈ మాటలంటూ సుందరాంగి కేసి మరోసారి చూశాడు.

"అయ్యయ్యో! నా బెడ్ రూములో లక్షలు విలువలు చేసే నా వస్తువులన్నీ ఏమయ్యాయ్? ఏమైపోయాయ్? ఏంచేశారు" సుందరాంగి గుండెలు బాదుకోసాగింది.

"గాభరాపడకు! అవన్నీ భద్రంగా ఉన్నాయి. నువ్వు [illegible]ళ్ళ కిందట అర్ధరాత్రి ఎవరికీ తెలీకుండా పారిపోయినపుడు ఆ తొందర్లో నీ గదికి తాళం వేసుకోడం మర్చిపోయావ్!

ఈ బుజ్జి తన భాషలో చెప్పగా వెంటనే వెళ్ళి చూశాను. నేనెపుడూ అంతకు ముందు నీ గదికి పోలేదు.

అవసరమైనపుడు నువ్వే నా గదికి వచ్చేదానివి. కావలసిన డబ్బు తీసికెళ్ళేదానివి. నీకు బ్యాంక్ అకౌంటు లేదని నువ్వడిగినంతా ఇచ్చాను. బంగళాకు ఉత్తరాన నీ గది! దక్షిణాన నాగది! రెండింటికి మధ్య దూరం. నూరు గజాలే అయినా కారు సమస్యతో నూరేళ్ళ బ్రతుకుల్లో కారు మేఘాలు సృష్టించి రెండు దిక్కులూ కలుసుకోనంత దూరాన్ని మన మధ్య పెంచేశావ్..

నేను అనుకున్న ఏ మంచి పనికీ నీ సహకారం [illegible]కారం నాకెన్నడూ లభించలేదు. నీ విలాస జీవితమే నీ జన్మ హక్కనుకున్నావ్. నీ విహార జీవనమే నీ బతుక్కి పరమార్థమనుకున్నావ్. అయాచితంగా లభించిన వ్యక్తి స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకున్నావ్."

"......" సుందరాంగి మౌనంగా వింటూ మధ్య మధ్య చిరాకు పడ్తోంది.

"నీ బెడ్ మీద నలిగి నలిగి చిత్తయిన ఓ పుస్తకం కన్పించినపుడు దానిని నీ వెన్నిసార్లు చదివి ఉంటావో ఊహించగలను. ఆ నవల చదివి అందులో విషయాన్ని [illegible]ించేవాళ్ళు ఎలా పెడత్రోవ పట్టగలరో నాకు తెల్సి వచ్చింది" స్వామీజీ బాధపడ్తూ అన్నాడు.

"అయితే మీరు ఆ నవల చదివారా?" సుందరాంగి వెంటనే ప్రశ్నించింది.

"లేదు! ఆ నవల ఫ్రంట్‌కవర్ మీద ముఖచిత్రం, వెనక అట్టమీద పబ్లిషర్స్ నోట్ చదవగానే మొత్తం నవల సారాంశం పూర్తిగా బోధపడింది.

'ఒక వివాహిత మొగుణ్ణొదిలేసి, కారున్న కుర్రకారు కోసం తహ!తహ!! కారు షూర్చలేదని కార్లు మార్చినంత సులువుగా ప్రియుణ్ణి మార్చిన అతివ అతి తెలివి! సుఖాంతమో, దుఃఖాంతమో ఆసాంతం చదివి తెల్సుకోండి?

ఇలా బ్యాక్ కవరు మీద పబ్లిషర్స్ నోట్ బంగారు రంగు ఉబ్బెత్తు అక్షరాల్లో మెరిసిపోతూంటే ఆ దిగుమతి సాహిత్య దుష్ప్రభావం నువ్వు తెల్సుకో లేకపోయావని ఆలస్యంగా నేను తెల్సుకుని ఎంతో విచారించాను.

ఇది నీ తప్పు కాదు. దుష్టగ్రహాలు తోడయ్యే వరకూ. మానసిక దుర్బలులైనా ఎవరూ చెడిపోలేరు. నీకు తోడైన ఆ దుష్టగ్రహమెవరో నేనిపుడు ప్రత్యక్షంగా చూస్తున్నాను.'

"ఈ లెక్చరంతా ఇప్పుడెందుకు? నా గురించి మీరేం చేశారో చెప్పండి!" సుందరాంగి ఖచ్చితంగా అడిగింది.

"మన రెండు గదులు మినహా బంగళా దాని పరిసరాలు ప్రభుత్వపరమైనా నువ్వు నా అర్థాంగివి కాబట్టి, చాలా ఖర్చయిపోగా మిగిలిన కొద్దిపాటి నా డబ్బులో సగం నీపేర రాసి ఉంచాను. ఎక్కడికైనా పోయి గుట్టుగా బతుకు! లేదా నాతోరా!! ఇప్పట్నుంచైనా మనిద్దరం కల్సి బతుకుదాం!

హాస్పిటల్‌గా మారే మన బంగళాలో మన కళ్ళెదుట కన్పించే రోగ గ్రస్తమైన పశు పక్ష్యాదులకు మనం కూడా చేతనైన సేవలందిద్దాం.

మన గదుల తాళాలు నా దగ్గరే ఉన్నాయి. నీ గదిలోని పనికి మాలిన పుస్తకాల్ని, వస్తువుల్ని తగలబెడ్దాం.

ఆ గదిని పవిత్ర గ్రంధాలయంగా మారుద్దాం. భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించే అమూల్య గ్రంధాలను, మృగ రక్షణ సంరక్షణలకు సంబంధించిన పుస్తకాలను సేకరించి అందరికీ అందుబాటులో ఉంచుదాం. భావితరాల వారికి కూడా ఇవన్నీ నిధి నిక్షేపాలు.

నువ్వెప్పటికైనా తిరిగి వస్తావని ఈమేరకు ఓ షరతు రాసి మనలాయరు దగ్గర ఉంచాను. నేను లేనపుడు నువ్వొస్తే పరిశోధనాలయానికి ఫోన్ చేయమన్నాను.

అనుకోని విధంగా నువ్వు ఇప్పుడు తారసపడ్డావ్! నీకేది అవసరమో నిశ్చయించుకో! కారులో పోతావో!? లేక కారుదిగి నాతో వస్తావో?! అయితే ఒక్కమాట, అప్పుడూ ఇప్పుడూ నాది ఒకేమాట! కారులో ఊరేగి చక్కబెట్టవలసిన రాచకార్యాలేవీ మనకు లేవు. కార్లు మనకనవసరం. అవి మనకు క్రిమినల్ వేస్టు!" స్వామీజీ ఇవే ఆఖరి మాటలుగా అర్ధాంగికి విన్పించి ఆమె నిర్ణయం కోసం ఆశగా ఎదురు చూడసాగాడు.

సుందరాంగికి తలదిమ్మెక్కిపోయింది. అతడు చెప్పింది ఉపన్యాసమో, ఉపదేశమో, హితవో, న్యాయమో ఆమెకు తెలియలేదు. ఒక కాలు కారులో! ఒక కాలు భూమ్మీద!! సందిగ్ధావస్థలో పడిపోయింది.

సుందరాంగుడికి విదేశీ మద్యం మత్తు బాగా తలకెక్కింది. భూమ్యాకాశాలు ఒక్కలాగే కన్పిస్తున్నాయి.

"ఓరి బైరాగీ! ఎంతపని చేశావురా?! మాకు ఇల్లుకూడా లేకుండా చేయాలని కుయుక్తితో నీవు రాసిన విల్లు ఎలా చెల్లుతుందో నేనూ చూస్తాను" అంటూ స్టీరింగు చక్రం మీద బలంగా ఓ గుద్దు గుద్ది కారు స్టార్ట్ చేశాడు.

అది మొదట కదల్నంటూ మొండికేసింది. తర్వాత హూంకరిస్తూ ఆఘమేఘాల స్పీడు అందుకొంది.

అటు సుందరాంగి, సుందరాంగుడు!

ఇటు శునకం, స్వామీజీ!!

మధ్యలో మళ్ళీ మంచుతెర!

క్షణంలో పెద్ద శబ్దం!!

లోయలో దట్టమైన పొగ!!

'అదిగో కార్చిచ్చు' అన్నట్లు బిగ్గరగా మొరిగింది కుక్క.

"కాదు బుజ్జీ! అది 'కారు' చిచ్చు" అంటూ ఆ కాషాయంబరధారి ముందుకుపోతూంటే కుక్క అతణ్ణి పట్టి మళ్ళీ వెనక్కి తీసుకొచ్చింది.

డౌన్ గ్రేడియంట్లో కొండచరియ ప్రక్క బండరాయి వెనక బాధగా మూల్గుతూ మెల్లగా లేచింది సుందరాంగి.

★

-పొన్నాడ కుమార్
4వ లేన్, ప్రేమ్‌నగర్,
బెరంపూర్-760007.
ఒరిస్సా.